# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 98 క్రిష్ణా, గురువారం 01 - 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-










## కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజా ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు బాబుకు ఘనసన్మానం..



**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, డిశంబర్ 31,(బ్యూరో చీఫ్ సాల్మన్):** కొండపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజా ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు,సాక్షి పత్రిక సీనియర్ విలేకరి ఏ.బాబు ను ఘనంగా సన్మానించారు. 16 ఏళ్లుగా నిబద్ధతతో జర్నలిజం చేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి నిరంతరం పని చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నూబోయిన చిట్టిబాబు,వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాన్,జనసేన మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ అక్కల గాంధీ,కౌన్సిలర్లు,జనసేన అధ్యక్షులు అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో క్రమ శిక్షణ, మానసిక ఉల్లాసం : ప్రిన్సిపాల్ అమరనేని కార్తీక్





**వీరులపాడు, డిసెంబర్ 31 (క్రైం కౌంటర్ న్యూస్)** వీరులపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వా పాఠశాలలో వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు ఐశ్వర్య సాంబశివన్ తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఎన్సీసీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి లావేటి దుర్గారావు పాల్గొన్నారు. ప్రత్యేక అతిధులుగా నందిగామ నియోజకవర్గం లోని ప్రముఖ విద్యావేత్త అమరనేని రమేష్ బాబు, చైతన్య ఏసీ కళాశాల ప్రిన్సిపల్ అమరనేని కార్తీక్ పాల్గొన్నారు. ఈ సందరరేగా ముఖ్య అతిథి లావేటి దుర్గారావు మాట్లాడుతూ కంచికచర్ల లాంటి రూరల్ ఏరియాలో అంతర్జాతీయ విద్యా ప్రామాణాలను కలిగిన విద్యను ఏకత్వ పాఠశాల అందిస్తున్న పాఠశాల యాజమాన్యమైన అమరనేని కుటుంబ సభ్యులకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. క్రీడల వలన శారీరక ద ృఢత్వం, మానసిక ఆరోగ్యం మెరుగుపడతాయి, క్రమశిక్షణ, జట్టు సూార్తీ, నాయకత్వ లక్షణాలు అలవడతాయని ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరుగుతుందని, గుండె జబ్బులు, డయాబెటిస్ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని అలాగే కొత్త స్నేహితులు దొరికి సామాజిక బంధాలు బలపడతాయని అన్నారు. ఆటలు ఆడటం వలన విద్యార్థులకు క్రీడా కోట వర్తిస్తుందని దాని వలన విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు లభించటం క్రీడాకారులను ప్రోత్సహించి వారి ప్రతిభకు గుర్తింపునిస్తుందని అన్నారు. అనంతరం ప్రత్యేక అతిథిగా పాల్గొన్నా అమరనేని కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు ఆడటం వల్ల క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే నైపుణ్యాలు పెరుగుతాయని ఒత్తిడి తగ్గి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని తద్వారా చదువులో కూడా చారుకుగా రాణింస్తారన్నారు. అనంతరం అతిధులందరూ కలిసి అందరూ సమానం అనే భావన, శాంతికి చిహ్నంగా శాంతి కపోతాలను ఎగరేసి క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. పరుగు పందాలు, రీలే పరుగు, ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, భాస్కెట్ బాల్, టెక్వాండో, చదరంగం, ఈత పోటీలు, స్కెటింగ్, అంశాలలో పోటీలు నిర్వహించినట్లు ఫిసికల్ డైరెక్టర్ విజయ్ గోగులమూడి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ అమరనేని మనోజ్, అకాడమిక్ డైరెక్టర్స్ సింధూర, శాంతి, పాఠశాల వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులమూడి, పీఈటీ నాగమణి ఉపాధ్యాయిని ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

## మూడు మున్సిపాలిటీలకు ప్రమోషన్.. ప్రభుత్వం కీలక నిర్ణయం

**క్రైం కౌంటర్ న్యూస్ డిసెంబరు 31,** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. రాష్ట్రంలోని మూడు మున్సిపాలిటీల గ్రేడ్ పెంచుతూ నిర?యం తీసుకుంది. ఈ మేరకు పురపాలక పట్టణాభివ ృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మున్సిపాలిటీ హెూదాను గ్రేడ్ –1 నుంచి సెలక్షన్ గ్రేడ్‌కు పెంచారు. 2022 సంవత్సరం నుంచి తణుకు మున్సిపాలిటీకి వచ్చిన ఆదాయ, వ్యయాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర?యం తీసుకున్నారు. అలాగే స్పెషల్ గ్రేడ్ కింద ఉన్న శ్రీసత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీని సెలక్షన్ గ్రేడ్ కిందకు తెచ్చారు. గడచిన రెండు సంవత్సరాల కాలంలో కదిరి మున్సిపాలిటీకి వచ్చిన ఆదాయ, వ్యయాలను లెక్కలోకి తీసుకుని కదిరి మున్సిపాలిటీ హెూదా పెంచారు. అలాగే తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీ హెూదాను కూడా గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 1కి తెచ్చారు. 2021 నుంచి వచ్చిన లెక్కలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర?యం తీసుకున్నారు. ఈ మేరకు హెూదా పెంపుపై నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నిర?యం తక్షణం అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ఉ త్తర్వులలో స్పష్టం చేసింది. మరోవైపు మున్సిపాలిటీల గ్రేడ్లు పెంచడం వలన పట్టణం అభివ ృద్ధికి మరిన్ని నిధులతో పాటుగా అధికారాలు కూడా లభిస్తాయి. మున్సిపాలిటీల హెూదా పెరగడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే గ్రాంట్లతో పాటుగా.. ఆర్థిక సంఘం నిధులు కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. అలాగే మున్సిపాలిటీ స్థాయి అనుసరించి.. కమిషనర్ హెూదాతో పాటుగా సిబ్బంది సంఖ్య పెరిగి పరిపాలన వేగంగా జరిగేందుకు అవకాశాలు ఉన్నాయి.

మున్సిపాలిటీలకు అధిక నిధుల కేటాయింపుతో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు. తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఎక్కువ నిధులు కేటాయించేందుకు అవకాశం ఏర్పడుతుంది. అలాగే పార్కులు, వైకుంఠధామాలు, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు కోసం కూడా ప్రత్యేకంగా నిధులు అందుతాయని అధికారులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీల జనాభా, ఆదాయ, వ్యయాలను పరిగణలోకి తీసుకుని ఏపీ ప్రభుత్వం తణుకు, కదిరి, కొవ్వూరు మున్సిపాలిటీ హెూదాను పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది.



### నందిగామ పట్టణ మరియు మండల ప్రజలు అందరికీ

## నూతన సంవత్సర శుభాకాంక్షలు..




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ** బాధ్యతాయుతమైన పౌరులుగా పోలీసులకు సహకరించండి..

ప్రమాద రహితంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదాం..

సురక్షితమైన నూతన సంవత్సర వేడుకల కోసం నందిగామ పట్టణ సీఐ వారి సూచనలు??

వస్తున్న 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అందరూ సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నాము..

శాంతిభద్రతల దృష్ట్యా మరియు మీ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ క్రింది నిబంధనలను తప్పనిసరిగా పాటించవలసిందిగా కోరుతున్నాము..??

1) రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్ చేయడం అతివేగంగా వాహనాలు నడపడం మరియు బైక్ రేసింగ్‌లకు పాల్పడటం చట్టరీత్యా నేరం..

2) మద్యం సేవించి వాహనాలు నడపవద్దు..

నేడు రాత్రి నందిగామ పట్టణ మరియు మండలం అంతటా ముమ్మరంగా తనిఖీలు నిర్వహించబడతాయి..

నిబంధనలు అతిక్రమిస్తే వాహనాల జప్తు మరియు కఠినమైన చర్యలు తీసుకోబడతాయి..

3) నేడు రాత్రి అనవసరంగా రోడ్లపై తిరగడం మానుకోండి..

వీలైనంత వరకు వేడుకలను మీ ఇళ్లలోనే జరుపుకోవాలని సూచిస్తున్నాము..

4) నూతన సంవత్సర వేడుకలు ఈవెంట్స్ లేదా పార్టీలు నిర్వహించాలనుకునే వారు పోలీస్ స్టేషన్ నుండి ముందస్తు అనుమతి (%ాశీశ్రీఅఎవ్రావతీఎఅం-ంఱఅశీఅ%) తీసుకోవడం తప్పనిసరి..

5) అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాల్లో లేదా కాలనీల్లో డీజేలు ఏర్పాటు చేయడం నిషిద్ధం..

ధ్వని కాలుష్య నియమాలను ఉల్లంఘిస్తే సౌండ్ సిస్టమ్స్ సీజ్ చేయబడతాయి..

6) నూతన సంవత్సర వేడుకల్లో ఎటువంటి డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాలు వాడినా సరఫరా చేసినా కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయి..

మీ సంతోషం మీకు మీ కుటుంబానికి ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదు..

ఇట్లు
సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.వి.వి.యల్ నాయుడు
నందిగామ పోలీస్ స్టేషన్

## ‘బర్డ్’లో డాక్టర్లను నియమిద్దాం



**క్రైం కౌంటర్ న్యూస్,** తిరుమల, డిసెంబరు31 తిరుపతిలోని బర్డ్ ఆస్పత్రిలో ఆర్థో, ఇన్ పేషెంట్ సేవలను బలోపేతం చేసేందుకు మరింత మంది డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది నియామకానికి టీటీడీ ట్రస్టు, ఎగ్జిక్యూటివ్ కమిటీ అంగీకారం తెలిపింది. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బుధవారం సాయంత్రం బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో ట్రస్టు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు నరేషకుమార్, జానకిదేవి, బర్డ్ డైరెక్టర్ జగదీష్, హెచ్‌డీపీపీ సెక్రటరీ శ్రీరామ్ రఘునాథ్ తదితరులు సమావేశంలో కొన్ని నిర?యాలు తీసుకున్నారు. బర్డ్‌లో భద్రత, పారిశుద్ధ్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులు కలిగి మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు చేయించుకుంటున్న రోగులలో ఏటా 100 నుంచి 150 మందికి అయ్యే పూర్తి ఖర్చును భరించడానికి ముందుకు వచ్చిన చెన్నైకు చెందిన గువీ హెల్త్ కేర్ ఛారిటబుల్ ట్రస్టు సేవలను వినియోగించుకోవాలని నిర?యించారు. అంతకుముందు హిందూధర్మ ప్రచార పరిషత్ కార్యకలాపాలపై ఎగ్జిక్యూటివ్ కమిటి చర్చించింది.

## ప్రజా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు..

### ప్రజలకు-ప్రజా ప్రతినిధులకు-నాయకులకు-అధికారులకు ప్రజా ప్రెస్ క్లబ్ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు..








**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 31(బ్యూరో చీఫ్ సల్మాన్):**ప్రజా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కేకే కట్ చేసి సభ్యులు ఒకరికొక్కరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గత ఏడాది ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులకు సహకరించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు క్లబ్ తరుపున ధన్యవాదములు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో కూడా క్లబ్ సభ్యులకు సహకరించాలని కోరారు. నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవాధ్యక్షులు ఏ. బాబు, ప్రధాన కార్యదర్శి చల్ల రవీంద్ర, ఉపాధ్యక్షులు టంగుటూరి శ్రీనివాస్,మెరుగుమాల రాఘవులు, సహాయ కార్యదర్శులు దాసి ప్రతాప్, దర్శనపు దిలీప్, సభ్యులు పల్లె నరేష్, మేకల భాను, వేముల నాగరాజు, ఎం. రమేష్, మెగా టీవి రిపోర్టర్ సుశీల్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళలకు పవన్ కళ్యాణ్ నూతన సంవత్సర కానుక,,,,,

**క్రైం కౌంటర్ న్యూస్ డిసెంబరు 31,** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గిరిజనమహిళలకు నూతన సంవత్సర కానుక అందించారు. గిరిజన మహిళల్లో గర్భస్రావాలు, రక్తహీనత వంటి రుగ్మతలకు కారణమయ్యే సికిల్ సెల్ అనీమియా నుంచి రక్షణ కల్పించేందుకు పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అందులో భాగంగా అరకు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బ్లడ్ బ్యాంక్ భవనం నిర్మించనున్నారు. గిరిజన మహిళలకు నూతన సంవత్సర కానుకగా ఈ బ్లడ్ బ్యాంకు భవనం నిర్మించనున్నారు. ఇందులో అవసరాలకి అనుగుణంగా రక్తం నిల్వ చేసుకునేందుకు వీలుగా అత్యాధునిక సౌకర్యాలను కల్పించనున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో.. దాతల సహకారంతో ఈ బ్లడ్ బ్యాంక్ భవనం నిర్మిస్తున్నారు. బ్లడ్ బ్యాంక్ భవనం నిర్మాణం అనంతరం అరకు ప్రభుత్వ ఆసుపత్రికి దీనిని అనుసంధానం చేస్తారు. మరోవైపు అడవితల్లి బాట కార్యక్రమం ప్రారంభోత్సవం కోసం పవన్ కళ్యాణ్ అరకు నియోజకవర్గంలోని కురిడీ గ్రామ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మాటా మంతి కార్యక్రమంలో ఓ మహిళ సికిల్ సెల్ అనీమియా కారణంగా గిరిజన మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. జన్యుపరంగా వచ్చే ఈ రుగ్మత గర్భిణుల ఉసురు తీస్తోందని ఆమె వివరించారు. దీంతో ఈ సమస్యకు పరిష్కారం చూపుతానని మాటిచ్చిన పవన్ కళ్యాణ్.. ఆ మాట ఇప్పుడు నిలబెట్టుకున్నారు. సికిల్ సెల్ అనీమీయా నివారణ ఎలా? అనే అంశంపై వైద్య నిపుణులతో చర్చించిన పవన్ కళ్యాణ్.. వారసత్వంగా వచ్చే ఈ వ్యాధి తీవ్రత రక్తమార్పిడి ద్వారా తగ్గించే అవకాశం ఉందని తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలోనే నూతన సంవత్సర కానుకగా బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణం చేపట్టాలని పవన్ కళ్యాణ్ నిర?యించారు. ఈ బ్లడ్ బ్యాంక్ ద్వారా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని సుమారు 1,500 మంది సికిల్ సెల్ అనీమియా బాధితులకు ఉపశమనం కలగనుంది. దీంతో పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర?యంపై జిల్లాలోని గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.





## రీసర్వేకు రైతులు సహకరించాలి

**క్రైం కౌంటర్ న్యూస్,** లక్కవరపుకోట, డిసెంబరు 31 రీసర్వే సమయంలో ప్రజలు సహకరించాలని ఇన్‌చార్జి తహసీల్దార్ టి.రమేష్ కోరారు. బుధవారం కల్లేపల్లి- రేగ గ్రామాల్లో రీసర్వే డీటీ అప్పారావుతో కలిసి ర్యాలీ, గ్రామసభలు నిర్వహించి ప్రజలకు రీసర్వేపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ రీసర్వే ఈనెల నుంచి తొమ్మిది గ్రామాల్లో ప్రారం భిస్తున్నట్లు తెలిపారు. ఎల్‌కేఎస్.పురం, వెంకన్నపాలెం, ఖాసాపేట, రంగరాయపురం, మార్లాపల్లి, భీమాలి, నిడగట్టు, కల్లేపల్లి-రేగ రెవెన్యూలో 8,538 ఎకరాలు రీసర్వే చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ సృజన్, వీఆర్వో భాస్కర్, గ్రామ సర్వేయర్ నవీన్, కార్యదర్శి లీలా పాల్గొన్నారు.

కొత్తవలస, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): కొత్తవ లసలో రీసర్వే కార్యక్రమాన్ని శుక్రవారం నుంచి నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పి.సునీత తెలిపారు. కొత్తవలసలో రీసర్వే గ్రామసభ నిర్వహించారు.

దత్తిరాజేరు,డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి):మండలంలోని పాచలవలస, పప్పలలింగా లవలసల్లో రీసర్వే గ్రామసభలు రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ హరికిరణ్ మాట్లాడుతూ భూసర్వేపై అవగాహన కల్పించి శుక్రవారం నుంచి భూసర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుషిడి వేణు, సుంకరి సత్యం, దుప్పాడ చిన్నంనాయుడు, వైసీపీ నాయకులు సుమల గోవింద, ఆర్‌ఎస్‌డీ టి.రత్నకుమారి పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ నీళ్లు తాగి ఎనిమిది మంది మృతి



**క్రైం కౌంటర్ న్యూస్ డిసెంబరు 31,** దేశంలోనే అత్యంత స్వఛ్ఛమైన నగరంగా పేరుగాంచిన ఇండోర్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. నగరంలోని భగీరథ్‌పురా ప్రాంతంలో కలుషిత నీరు తాగి గత కొద్దిరోజులుగా అనారోగ్యం పాలవుతున్న వారి సంఖ్య పెరుగుతుండగా.. మరణాల సంఖ్య బుధవారం నాటికి ఎనిమిదికి చేరింది. తాగునీటి పైప్‌లైన్‌లోకి డ్రైనేజీ నీరు చేరడం వల్లే ఈ ఘోరం జరిగిందని ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలకు ఆదేశించింది.

అధికారులపై వేటు.. సీఎం సీరియస్!

ఈ దారుణ ఘటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ఆయన వేటు వేశారు. జోనల్ ఆఫీసర్ శాలిగ్రామ్ సితోలే అసిస్టెంట్ ఇంజనీర్ యోగేష్ జోషిలను సస్పెండ్ చేయగా.. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ సూపర్ ఇంటెండెంట్ ఇంజనీర్ శుభమ్ శ్రీవాస్తవను సర్వీస్ నుంచి తొలగిస్తూ రాత్రికి రాత్రే ఉత్తర్వులు జారీ చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం.. బాధితుల వైద్య ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. డిసెంబర్ 25వ తేదీన సరఫరా అయిన మున్సిపల్ నీరు వింత రుచి, వాసన వస్తోందని స్థానికులు అప్పుడే ఫిర్యాదు చేశారు. అయితే అధికారులు స్పందించకపోవడంతో వందలాది మంది వాంతులు, విరేచనాలతో ఆసుపత్రుల పాలయ్యారు. మంగళవారం వరకు ముగ్గురు చనిపోగా, బుధవారం నాటికి ఆ సంఖ్య ఎనిమిదికి చేరింది. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జితు పట్వారీ బాధితులను పరామర్శిస్తూ.. ఇది కేవలం డ్రైనేజీ నీటి వల్ల జరిగిన మరణాలు కావని, ఏదో విషపూరిత పదార్థం నీటిలో కలిసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై లోతైన విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ ఘటన ఇండోర్‌లో రాజకీయంగా పెద్ద దుమారం రేపుతోంది. ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్, మేయర్ పుష్యమిత్ర భార్గవ్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని కాంగ్రెస్ నిర?యించింది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మున్సిపల్ వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ యూనిట్ పోలీసులను ఆశ్రయించనుంది. మరోవైపు స్థానిక మంత్రి కైలాష్ విజయ వర్గీయ ఆసుపత్రులకు వెళ్లి బాధితులకు అందుతున్న చికిత్సను పర్యవేక్షించారు. స్వఛ్ఛ్ భారత్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉండే ఇండోర్‌లో ఇలాంటి ప్రాథమిక సౌకర్యాల లోపం వల్ల సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం పట్ల పౌర సమాజం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ప్రస్తుతం భగీరథ్‌పురాలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి.. నీటి నమూనాలను పరీక్షలకు పంపారు.

# పేద విద్యార్థుల కోసం,,,

## తిరుమల శ్రీవారికి టీడీపీ ఎంపీ తండ్రి భారీ విరాళం



క్రైం కౌంటర్ న్యూస్ డిసెంబరు 31, తిరుమల శ్రీవారిని నిత్యం వేలాదిమంది భక్తులు దర్శించుకుంటారు.. ఈ సమయంలో స్వామివారికి కానుకలు, విరాళాలు అందజేస్తుంటారు. కొంతమంది భక్తులు డబ్బులు, బంగారం, విలువైన వస్తువుల్ని నేరుగా ఆలయంలో హుండీలో వేస్తారు. కొందరు భక్తులు మాత్రం తిరుమల శ్రీవారి పేరుతో టీటీడీ నిర్వహించే ట్రస్టులకు విరాళాలు అందిస్తారు. మరికొందరు టీటీడీకి అవసరమైన వస్తువులు, మెషిన్లు, వాహనాలు.. ఇలా అవసరమైన వాటిని కానుకలుగా ఇస్తారు. టీటీడీ నిర్వహించే ట్రస్టుల ద్వారా భక్తులు, ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తాజాగా తిరుమల శ్రీవారికి మరో భక్తుడు భారీ విరాళాన్ని అందజేశారు. గుంటూరు విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత, నరసరావుపేట టీడీపీ ఎంపీ లావు శ్రీకృష?దేవరాయలు తండ్రి లావు రత్తయ్య టీటీడీ ఎస్వీ విద్యాదాన ట్రస్ట్‌కు రూ.1 కోటి విరాళం అందజేశారు. తిరుమలలోని క్యాంప్ కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడుని కలిసి విరాళం డీడీని అందజేశారు విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య. విజ్ఞాన్స్ సంస్థ తరపున విరాళం అందజేసిన దాతను టీటీడీ ఛైర్మన్ అభినందించారు. మరోవైపు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయి.. జనవరి 8 వరకు ఈ దర్శనాలు కొనసాగనున్నాయి.

శ్రీ కపిలేశ్వరస్వామివారి తెప్పోత్సవాలు

తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి తెప్పోత్సవాల్లో భాగంగా రెండో రోజు మంగళవారం శ్రీ సుబ్రమణ్య స్వామివారు అభయమిచ్చారు. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు తెప్పోత్సవం కన్నులపండుగగా జరిగింది. విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన తెప్పపై ఆశీనులైన శ్రీ సుబ్రమణ్యస్వామివారు పుష్కరిణిలో ఐదు చుట్లు తిరిగారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందించారు. ఈ సందరరేగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు భక్తి సంకీర్తనలు అలపించారు.

తిరుమలలో స్వర?రథోత్సవం

తిరుమల వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమలలో స్వర?రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 9 నుండి 10.30 గంటల నడుమ శ్రీవారి రథరంగ డోలోత్సవాన్ని పురమాడ వీధుల్లో నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ పర్వదినాన తిరుమల శ్రీవారి ఆలయంలో అన్ని ఆర్జిత సేవలను రద్దు చేశారు.

## చెప్తే విన్నారా.. ఫలితం అనుభవిస్తున్నారు.. గోరంట్ల బుచ్చయ్య చౌదరి

క్రైం కౌంటర్ న్యూస్ డిసెంబరు 31, వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ గురించి తెలుగు రాజకీయాలపై కనీస అవగాహన ఉన్నవారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏ పార్టీలో ఉన్నా కూడా దూకుడైన రాజకీయాలతో పాలిటిక్స్‌లో తమదైన ముద్ర వేశారిద్దరూ. తెలుగుదేశం పార్టీ అంటే విరుచుకుపడే ఈ ఇద్దరు నేతలు.. గతంలో టీడీపీలో పనిచేసిన వారే కావడం విశేషం. అయితే వివిధ రాజకీయ పరిస్థితులు, పరిణామాల మధ్య వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కొడాలి నాని , వల్లభనేని వంశీ.. వైఎస్ జగన్‌కు నమ్మకస్తులుగా మారిపోయారు. వైఎస్ జగన్ మంత్రివర్గంలో కొడాలి నాని మంత్రిగా కూడా పనిచేశారు. ఇక 2024 ఎన్నికల్లో పక్కాగా గెలుస్తామని అనుకున్న ఇద్దరు నేతలు.. ఓటమి పాలయ్యారు. అటు గుడివాడ నుంచి కొడాలి నాని.. ఇటు గన్నవరం నుంచి వల్లభనేని వంశీ టీడీపీ అభ్యర్థుల చేతిలో ఓటమి చవిచూశారు. ఆ తర్వాత వల్లభనేని వంశీని పలు కేసులు చుట్టుముట్టడం.. ఆయన జైలుకు వెళ్లడం కూడా తెలిసిందే. ఇక కొడాలి నాని అనారోగ్యానికి గురై.. ఆపరేషన్ చేయించుకుని ప్రత్యక్ష రాజకీయాల నుంచి ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే ఈ ఇద్దరు నేతలపై టీడీపీ సీనియర్ నేత కీలక వ్యాఖ్యలు చేశారు. టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్య చౌదరి .. కొడాలి నాని, వల్లభనేని వంశీపై కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం రాజమండ్రిలో విలేకర్లతో మాట్లాడిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి కీలక వ్యాఖ్యలు చేశారు.

కొడాలి నాని, వల్లభనేని వంశీకి నోరు అదుపులో పెట్టుకోమని గతంలో చాలాసార్లు చెప్పానన్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి.. తన మాట వినకపోవటంతో ఇప్పుడు ఫలితాన్ని అనుభవిస్తున్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే ఎన్ని అవమానాలు ఎదురైనా, ఇబ్బందులు వచ్చినా కూడా ఏపీలో కూటమి కొనసాగుతుందని గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు. వైఎస్ జగన్‌ను మరోసారి అధికారంలోకి రానివ్వబోమని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు విజనరీ లీడర్ అని అభివరి?ంచిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి.. ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ అర్థం చేసుకుని, చంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తున్నారని చెప్పుకొచ్చారు. అయితే కూటమి సఖ్యతను చెడగొట్టేందుకు వైసీపీ యత్నిస్తోందని ఆరోపించారు.



# సింహాచలం ఆలయ ప్రసాదంలో నత్త.., ఆ జంటపై కేసు నమోదు

క్రైం కౌంటర్ న్యూస్ డిసెంబరు 31, విశాఖపట్నం జిల్లా సింహాచలం అప్పన్న ఆలయ ప్రసాదంలో నత్త వచ్చిందని ఓ జంట సెల్ఫీవీడియో వైరల్ అయ్యింది. తాము కొనుగోలు చేసిన పులిహోరలో నత్తగుల్ల వచ్చిందని ఆరోపించారు. సింహాచలంలో ప్రసాదం కొనేముందు ఒకటికి రెండు సార్లు చూసుకోవాలంటూ ఆ జంట చెప్పుకొచ్చింది. అయితే సింహాచలం దేవస్థానం అధికారులు వెంటనే స్పందించారు. సెల్ఫీవీడియో చేసి వైరల్ చేసి వ్యక్తులపై గోపాలపట్నం పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు.. ఉద్దేశపూర్వకంగా ఆ జంట ఆరోపణలు చేసిందని పేర్కొన్నారు. దీంతో వారిపై కేసు నమోదు చేశారు. 'సింహాచలం ఆలయంలో భక్తుడు, భక్తురాలు దర్శనం తర్వాత పులిహోర ప్రసాదం కొనుగోలు చేశారు.. అయితే ఆ ప్రసాదంలో నత్త వచ్చిందని వీడియో పోస్ట్ చేశారు. భక్తుల్ని హెచ్చరిస్తూ ప్రసాదం కొనుగోలు చేసే ముందు చూసుకోవాలని చెప్పారు. అయితే ప్రసాదం కౌంటర్‌లోవారికి చెప్పగా.. వారు మరో పులిహోర ప్రసాదం ప్యాకెట్ ఇచ్చినట్లు వారే స్వయంగా చెప్పారు. పులిహోర ప్రసాదం తయారీ విభాగంలో సోషల్ మీడియాలో ఈ జంట పోస్ట్ చేసిన వీడియోను పరిశీలించిన తర్వాత అనుమానాస్పదంగా అనిపించింది. పులిహోర తయారీకి అవసరమైన చింతపండు నానబెట్టిన తర్వాత మిషన్ల ద్వారా గుజ్జు తీస్తారు. కాబట్టి చింతపండులో నత్త వచ్చే అవకాశం లేదు. పులిహోరలో వేసే పోపు సామాన్లైన ఎండుమిర్చి, ఆవాలు, శెనగపప్పు, వేరుశెనగపప్పు, మెంతులు ముందుగానే నూనెలో వేయించి కలుపుతారు. కాబట్టి పోపుల తయారీలో కూడా నత్త వచ్చే అవకాశం లేదు. పోపులకు సంబంధించిన సామాన్లను సెంట్రల్ స్టోర్స్ నుంచి బాగుచేసిన తర్వాతే ప్రసాదంలోకి వాడతారు' అని తెలిపారు. పులిహోర తయారీకి అవసరమైన బియ్యాన్ని బాయిలర్‌లలో పసుపుతో ఉడికించిన తర్వాతే కలపడానికి పెద్ద స్టీల్ ట్రేలో పోస్తారు. అక్కడ ఉండేవారు చాలా జాగ్రత్తగా ఉంటారు.. తలకు క్యాప్ పెట్టుకుని గరిటెలతో కలుపుతారు. కాబట్టి అక్కడ కూడా నత్త కలిసే అవకాశం లేదు. పులిహోర తయారు చేసే సిబ్బంది కూడా తాము 30 ఏళ్లుగా అక్కడే పనిచేస్తున్నామని.. ఇప్పటి వరకు ఇలాంటి ఘటనలు జరగలేదని



లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఈ నెల డిసెంబర్ 29 2025న 15వేల పులిహోర ప్యాకెట్లు విక్రయించారు. పులిహోర రుచిలో, పరిమాణంలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. సోషల్ మీడియా వేదికగా భక్తులు కూడా భక్తులు ఆలయ అధికారులకు ఫిర్యాదు ఇవ్వలేదు. పులిహోర తయారీకి ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు.. ఇలా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తొలిసారి' అన్నారు. 'పులిహోర కౌంటర్‌లో ఉద్యోగి కూడా తాను ఎలాంటి పరుషపదజాలం ఉపయోగించలేదని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. కానీ ఇలాంటి ఘటనలతో భక్తుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉంది. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోను పరిశీలించిన తర్వాత.. ఆ ఇద్దరు భక్తులు కౌంటర్‌లో పులిహోర ప్యాకెట్ కొనుగోలు చేసిన తర్వాత బయటకు తీసుకెళ్లి నత్తను కలిపి.. కొంత సమయం తర్వాత తీసుకొచ్చి ఇలా చూపించినట్లుగా అనుమానం ఉంది. ఈ ఘటనపై గోపాలపట్నం %ాూ% విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సింది కోరుచున్నాము' అని దేవస్థానం ఏఈవో రమణమూర్తి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆ జంటపై బీఎన్ఎస్ 298, 353(1) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఏపీలో ఒక్కరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ..

## 9 మందికి ఒక్కరోజే రూ.18 లక్షలు డబ్బులు



క్రైం కౌంటర్ న్యూస్ డిసెంబరు 31, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా బుధవారం (డిసెంబర్ 31) ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. జనవరి ఒకటో తేదీ సెలవు రోజు కావటంతో.. ఒక్క రోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. బుధవారం ఉదయం నుంచి పింఛన్ల పంపిణీ కొనసాగుతోంది. బుధవారం మధ్యాహ్నం12 గంటలకు 87 శాతం మందికి పింఛన్ల పంపిణీ పూర్తి చేశారు. ఏపీ వ్యాప్తంగా 63.12 లక్షల మందికి పింఛన్ల పంపిణీ కోసం రూ.2,743 కోట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది. జిల్లాలలో మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ఇంటింటికీ పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ క్రమంలోనే శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పింఛన్లు పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే లబ్ధిదారుల బాగోగులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మరోవైపు నందిగాం మండలంలోని దీనబంధుపురంలో గతంలో 9 మందికి పింఛన్లు నిలిపివేశారు. అయితే కోర్టు ఆదేశాలతో వారి పింఛన్లు తిరిగి పునరుద్ధరించారు. అలాగే తొలగించిన రోజు నుంచి వారికి పింఛన్ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆ 9 మంది లబ్ధిదారులకు ఇవ్వాల్సిన పింఛన్ మొత్తాన్ని లెక్కేసి.. ఒకేరోజున వారందరికీ 18 లక్షల రూపాయలు పింఛన్ అందించారు. మంత్రి అచ్చెన్నాయుడు ఈ మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేశారు. మరోవైపు ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లు అందుకుంటున్న లక్షలాది మంది లబ్ధిదారులకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాది అందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. ఒక రోజు ముందుగానే పింఛను సొమ్ము అందిస్తున్నామని.. మీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.50 వేల కోట్లకుపైగా పింఛన్లపై ఖర్చు పెట్టామంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. డిసెంబర్ నెల కోసం 63.12 లక్షల మందికి పింఛను ఇచ్చేందుకు రూ.2743 కోట్లు విడుదల చేశామని.. జనవరి 1వ తేదీన పింఛను ఇవ్వాల్సి ఉన్నా కొత్త ఏడాది సందరరేగా ఒక రోజు ముందే 31వ తేదీనే మీ ఇళ్ల వద్ద పింఛన్ పంచే ఏర్పాటు చేశామంటూ చంద్రబాబు చెప్పుకొచ్చారు. పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే పింఛను పంపిణీ తమకు అత్యంత సంతృప్తిని కలిగించే సంక్షేమ కార్యక్రమం అని చంద్రబాబు పేర్కొన్నారు.

# డిజిటల్ అరెస్టు పేరుతో దోచేస్తున్నారు

### మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లు
### - భారీగా డబ్బులు పోగొట్టుకుంటున్న బాధితులు
### - అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

క్రైం కౌంటర్ న్యూస్, –కాశీబుగ్గ రోటరీనగర్‌కు చెందిన బమ్మిడి షణ్ముఖరావు అనే రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి సైబర్‌నేరగాళ్ల వలలో చిక్కుకొని రూ.కోటి 30 లక్షల 85వేల నగ దును కోల్పోయాడు. మానవ అక్రమ రవాణాకు సం బంధించిన నేరగాళ్ల జాబితాలో మీ పేరు ఉందని, మీ బ్యాంకు ఖాతాలు మొత్తం స్తంభించాయని తొమ్మిది నెలల కిందట ఆయనకు ఓ వాట్సాప్ కాల్ వచ్చింది. దీంతో ఆయన తన ఆధార్, బ్యాంకుఖాతా వివరాలను సైబర్ నేరగాళ్లకు చెప్పడంతో వారు దపదఫాలుగా ఆయన ఖాతా నుంచి నగదును తస్కరించారు.

–కాశీబుగ్గకు చెందిన ఓ ఉపాధ్యాయుడుకు కూడా సైబర్ వలలో పడి రూ.1.20 లక్షల నగదును పోగొట్టుకున్నాడు. మీ అబ్బాయి డ్రగ్స్ కేసులో మాకు చిక్కాడని, నగదు చెల్లిస్తే కేసు నుంచి బయటకు తెస్తామని ఓపోలీసు అధికారిగా సైబర్‌నేరగాళ్లు ఫోన్ చేశారు. దీంతో వారు ఇచ్చిన బ్యాంక్ అకౌంట్‌కు రూ.1.20 లక్షల నగదు బదిలీ చేశాడు. తరువాత ఆ యన ఆరా తీయగా సైబర్‌నేరగాళ్ల పని అని తేలింది.

పలాస, డిసెంబరు 31 డిజిటల్ అరెస్టుల పేరుతో సైబరు నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. వీరి ఉచ్చులో పడి చాలామంది భారీగా డబ్బులను పోగొట్టుకున్నారు. ఇప్పటికే డిజిటల్ మోసాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారాలు, హె చ్చరికలు చేస్తున్నా ఇంకా ప్రజలు మోసపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఢిల్లీ, బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఇటువంటి సైబర్ ముఠా ఎక్కువగా మొబైల్స్, ల్యాప్‌టాప్‌లను వినియోగిస్తూ మోసాలకు పాల్పడుతు న్నట్లు పోలీసులు గుర్తించారు. గతంలో ఏటీఎం కేంద్రాల వద్ద కార్డులను ఏమార్చి నగదును తస్కరించే వారు. అదే విధంగా బ్యాంకు ఖాతాలను మార్పు చేయాలని,



ఓటీపీలు చెప్పాలంటూ మోసాలకు పాల్పడేవారు. వీటిపై సైబర్‌క్రైమ్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడంతో పాటు విస్తృత ప్రచారాలు చేయడంతో ఆ నేరాలు తగ్గుముఖం పట్టాయి. అయితే, ప్రస్తుతం డిజిటల్ అరెస్టుల పేరుతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతు న్నారు. దీనికి సంబంధించి సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసి మోసాలకు పాల్పడుతూ ప్రజల నగదును దోచుకుం టున్నారు. ఆర్‌బీఐ కూడా సైబర్ నేరాలపై అప్రమత్తం చేస్తోంది. ఏ బ్యాంకు అయినా నేరుగా వాట్సాప్, ఫోన్‌లోగాని ఓటీపీ నెంబర్లను అ డగదనే విషయాన్ని వినియోగదా రులు తెలుసుకోవాలి. అనుమానం వస్తే నేరుగా బ్యాంకును సంప్రదిం చాలని నిపుణులు చెబుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం..

ప్రజలకు ఏ చిన్న సైబర్ మో సానికి గురైనా మాకు వెంటనే సంప్రదించాలి. గుర్తుతెలియని వ్య క్తులు ఫోన్ చేసి మీ వ్యక్తిగత వివ రాలు అడిగితే చెప్పకండి. తప్పని సరిగా అటువంటి కాల్స్ సైబర్ నేరగాళ్లవి కావచ్చు. దీనిపై ప్రజ లకు అవగాహన కల్పిస్తున్నాం.

# సినిమా



## సౌందర్య భర్త ఇప్పుడేం చేస్తున్నారంటే.. ఒక్క మాటలో చెప్పేసిన సీనియర్ హీరో..

తెలుగులో ఒకప్పుడు హీరోగా గుర్తింపు తెచ్చుకున్నారు సురేష్. దివంగత హీరోయిన్ సౌందర్యతో కలిసి పలు చిత్రాల్లో నటించి మెప్పించారు. చాలాకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న ఆయన.. ఓ ఇంటర్వ్యూలో సౌందర్య గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. సౌందర్యను అద్భుతమైన వ్యక్తి అని అన్నారు. ఆమె మొదటి సినిమా "అమ్మోరు" నుండి చివరి సినిమా "దేవీపుత్రుడు" వరకు ఆమె ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని గుర్తుచేసుకున్నారు. సాధారణంగా పరిస్థితులు, పారితోషికం మారినప్పుడు, స్థాయి పెరిగినప్పుడు వ్యక్తుల ప్రవర్తన మారుతుందని, కానీ సౌందర్య విషయంలో ఇది జరగలేదని ఆయన అన్నారు.ఆమె ఎప్పుడూ ఒక ఆప్తుడిని, బంధువును పలకరించినట్టే అందరినీ గౌరవంగా పలకరించేదని సురేష్ గుర్తు చేసుకున్నారు. ఆఫ్-స్క్రీన్‌లో ఆమెకున్న అద్భుతమైన చిరునవ్వు, చురుకైన కళ్ళు (డ్యాన్సింగ్ ఐస్) ఆమె వ్యక్తిత్వాన్ని తెలియజేస్తాని అన్నారు. జీవితం పట్ల ఆమెకున్న ప్రేమ ఆమె నటనలో కూడా స్పష్టంగా కనిపించేదని, సహజంగా, సజీవంగా ఉండేదని సురేష్ వివరించారు. సౌందర్య అకాల మరణం తనను తీవ్రంగా కలిచివేసిందని, అది తన జీవితంలో రెండుసార్లు మాత్రమే కన్నీళ్లు పెట్టుకున్న సందర్భాలలో ఒకటని సురేష్ చెప్పుకొచ్చారు.

సౌందర్య సినీ ప్రయాణం "అమ్మోరు" సినిమాతో ప్రారంభమైంది. ఆమెను శ్యాంప్రసాద్ రెడ్డి బెంగళూరు నుండి ఎంపిక చేశారు. అప్పటికి ఆమె చాలా చిన్న వయస్సుదని, 16 లేదా 17 ఏళ్లు ఉంటాయని సురేష్ గుర్తుచేసుకున్నారు. "అమ్మోరు" షూటింగ్ సమయంలో సౌందర్య డైలాగులు నేర్చుకుని, ప్రతి షాట్‌కు ముందు సురేష్‌ను "సార్ సురేష్ గారు కరెక్టేనా? మీరు సీనియర్ కదా" అంటూ సంప్రదించేవారని సురేష్ తెలిపారు. "అమ్మోరు" ఆమె మొదటి సినిమా అయినప్పటికీ, ఆ సినిమా పూర్తై, తిరిగి కొంత భాగం తీసి, రెండోసారి విడుదలయ్యే నాటికి ఆమె స్టార్ హీరోయిన్‌గా మారిపోయిందని సురేష్ వెల్లడించారు.

ఆ తర్వాత సౌందర్యతో తాను హీరోగా, "దొంగాట" సినిమాలో విలన్‌గా, వెంకటేష్‌తో కలిసి కోడి రామకృష్ణ దర్శకత్వంలో "దేవీపుత్రుడు" సినిమాలో కూడా నటించినట్లు సురేష్ వివరించారు. "అమ్మోరు" సినిమా సమయంలో ఆమె ప్రవర్తన ఎలా ఉందో, "దేవీపుత్రుడు" లాంటి చివరి సినిమాల వరకు కూడా ఆమెలో ఏమాత్రం మార్పు రాలేదని సురేష్ ప్రశంసించారు. కొంతమంది నటులు తమ స్థాయి, పారితోషికం పెరిగే కొద్దీ ప్రవర్తనలో మార్పులు వస్తాయని, కానీ సౌందర్య విషయంలో ఇది జరగలేదని అన్నారు. తన జీవితంలో రెండుసార్లు మాత్రమే కన్నీళ్లు పెట్టుకున్నానని, తన తాత, పెద్దమ్మ, అత్త, తండ్రి మరణించినప్పుడు కూడా తాను అంతగా బాధపడలేదని చెప్పారు. కానీ శ్రీహరి, సౌందర్య మరణాలు మాత్రం తనను చాలా బాధించాయని, అన్యాయంగా ఇంత తొందరగా వారిని తీసుకెళ్లిపోవడం దారుణమని ఆయన అన్నారు. సౌందర్య భర్త రఘు ఇప్పటికీ తనతో మాట్లాడుతుంటారని అన్నారు. ఆయనకు ఇప్పుడు ఇద్దరు అమ్మాయిలు ఉన్నారని.. సౌందర్యే మళ్లీ పుట్టిందని తాను చెప్పానని గుర్తుచేసుకున్నారు.





## ఖాళీ కడుపుతో ఉసిరి తినడం వల్ల ఇన్ని ప్రయోజనాలా..

ఉసిరి మన ఆరోగ్యానికి అనేక రకాలుగా ఉపయోగపడుతుందని అందిరికీ తెలుసు. పరిమాణంలో చిన్నగా ఉన్నప్పటికీ దాని ప్రయోజనాలు ఖరీదైన సూపర్‌ఫుడ్స్ కంటే ఏమాత్రం తక్కువ కాదు. అందుకే ఆయుర్వేదంలో దీనిని సూపర్ ఫుడ్‌గా పరిగణిస్తారు. ముఖ్యంగా శీతాకాలంలో వీటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీరు వాటి ప్రయోనాలను మరింత ఎక్కువగా పొందవచ్చు. ఉదాహరణకు ఉదయం ఖాళీ కడుపుతో ఉసిరి తినడం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడమే కాకుండా జీవక్రియను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది, శరీరం మరింత చురుగ్గా ఉండేలా చేస్తుంది. ఈ రోజు, ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఉసిరి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇప్పుడు తెలుసుకుందాం.

ఖాళీ కడుపుతో ఉసిరి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి మన శరీరం వ్యాధుల భారీన పడకుండా రక్షిస్తుంది. ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. వాతావరణం మారినప్పుడు సులభంగా అనారోగ్యానికి గురయ్యే లేదా జలుబు, ఫ్లూ బారిన పడే వారికి, ఆమ్లా ఒక దివ్యౌషధం.

జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: మీరు గ్యాస్, ఆమ్లత్వం లేదా మలబద్ధకంతో బాధపడుతుంటే, ఉసిరి మీకు చక్కటి ఎంపిక అని చెప్పవచ్చు. ఎందుకంటే ఇది కడుపు ఆరోగ్యాన్ని మెరుపర్చడంలో సమర్ధవంతంగా పనిచేస్తుంది. మీకు ఆ సమస్యల నుంచి వెంటనే ఉపశమనం కలిగిస్తుంది. అలాగే ప్రేగు కదలికలను మెరుగుపరుస్తుంది. మంచి జీర్ణక్రియ శరీరాన్ని లోపలి నుండి బలపరుస్తుంది.

వాపు, నొప్పిని తగ్గిస్తుంది: ఉసిరి శోథ నిరోధక లక్షణాలు వాపు, నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. అదనంగా, దాని యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని బలహీనపరిచే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి.

జుట్టు పెరుగుదల: ఉసిరి చర్మం, జుట్టుకు కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిలోని విటమిన్ సి కంటెంట్ కొల్లాజెన్‌ను పెంచడానికి, ఆరోగ్యకరమైన, మెరిసే చర్మాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది జుట్టు మూలాలను బలోపేతం చేస్తుంది, జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

రక్తంలో చక్కెరను నియంత్రించడం: ఉసిరిలో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర శోషణను నెమ్మదిస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా నిరోధిస్తుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్న రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

ఉసిరి ఎవరు తినకూడదు?

ఉసిరి వల్ల ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొంతమంది దీనిని తినకూడదు. అధిక ఆమ్లత్వం, తక్కువ రక్తపోటు, తక్కువ రక్తంలో చక్కెర లేదా మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారు అస్సలు ఉసిరి జోలికి వెళ్లకూడదు. అలాగే, చాలా పొడి చర్మం లేదా జుట్టు ఉన్నవారు లేదా డీహైడ్రేషన్‌తో బాధపడేవారు ఉసిరితో జాగ్రత్తగా ఉండాలి.



## శీతాకాలంలో పెరుగు లేదా రైతా..

మన శరీరానికి పెరుగు, రైతా అనే ఈ రెండు ఆహార పదార్థాలు కూడా మంచివే. అయితే, కాలాన్ని బట్టి రెండింటి ప్రాధాన్యత తగ్గవచ్చు లేదా పెరగవచ్చు. ఈ రెండు కూడా శరీర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇప్పుడున్న శీతాకాలంలో ఈ రెండింటిలో ఏది తీసుకుంటే శరీరానికి మంచిదనే విషయం తెలుసుకుందాం.

శరీరంపై పెరుగు ప్రభావం

మనం తీసుకునే సాదా పెరుగులో ప్రోబయాటిక్స్ ఉంటాయి. ఇవి ప్రేగుల్లోని మంచి బ్యాక్టీరియాను బలోపేతం చేస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరిచి.. మలబద్దకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. రోగనిరోధకను మెరుగుపరుస్తుంది. అయితే, శీతాకాలంలో వాతావరణం చల్లగా ఉంటుంది కాబట్టి కొంతమందికి పెరుగు తినడం మంచిది కాకపోవచ్చు. ముఖ్యంగా జలుబు, గొంతునొప్పి లేదా సైనస్ సమస్యలు ఉన్నవారు పెరుగు తీసుకోవడం హానికరమనే చెప్పాలి. లేదంటే తీసుకునే పరిమాణాన్ని తగ్గించుకోవాలి.

రైతా ప్రభావం రైతా అనేది శీతాకాలంలో సమతుల్య పెరుగు అని భావిస్తుంటారు. జీలకర్ర, నల్ల మిరియాలు, అల్లం, కొత్తిమీర లేదా కూరగాయలను పెరుగులో కలిపినప్పుడు దాని శీతలీకరణ ప్రభావం సమతుల్యం చెందుతుంది. జీలకర్ర, నల్ల మిరియాలు వంటి సుగంధ ద్రవ్యాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. గ్యాస్‌ను తగ్గిస్తుంది. బరువును నియంత్రిస్తుంది. అందకే శీతాకాలంలో సాధారణ పెరుగు కంటే రైతా తీసుకోవడం ఉత్తమమని చెబుతుంటారు.

రైతానే బెటర్ శీతాకాలంలో తరచుగా జలుబు, దగ్గు బారిన పడే అవకాశం ఉంటుంది కాబట్టి.. పెరుగుకు బదులుగా రైతాను తీసుకుంటే మన శరీరానికి మంచిది. జీర్ణ సమస్యలు ఉన్నవారు సులభంగా జీర్ణమయ్యే రైతాను తీసుకోవడం మేలు. ఇక, కూరగాయలతో చేసే రైతా రుచిని పెంచడంతోపాటు శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో తోడ్పడుతుంది. మధ్యాహ్నం భోజనంలో పెరుగు లేదా రైతా తీసుకోవచ్చు. రాత్రి భోజనంలో మాత్రం ఈ రెండింటినీ తీసుకోకపోవడమే మంచిది. వీటితో జీర్ణక్రియ మందగిస్తుంది. అన్ని విషయాలను పరిగణలోకి తీసుకుంటే శీతాకాలంలో పెరుగు కంటే రైతా తీసుకోవడమే మంచిదని చెప్పవచ్చు.

## అరుదైన రికార్డుకి చేరువలో విరాట్ కోహ్లీ

భారత క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న క్షణం ఇప్పుడు దగ్గర్లోనే ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో 28 వేల పరుగుల మైలురాయిని చేరుకోవడానికి కింగ్ విరాట్ కోహ్లీకి ఇప్పుడు కేవలం 25 పరుగులే మిగిలి ఉన్నాయి. ఈ ఘనతను అతడు న్యూజిలాండ్‌తో జరగబోయే మూడు వన్డేల సిరీస్‌లో సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.టీ20, టెస్ట్ ఫార్మాట్లకు ఇప్పటికే వీడ్కోలు పలికిన కోహ్లీ ప్రస్తుతం వన్డే క్రికెట్‌పైనే పూర్తి దృష్టి పెట్టాడు. జనవరి 11న న్యూజిలాండ్‌తో జరిగే తొలి వన్డే మ్యాచ్‌లో కోహ్లీ మళ్లీ మైదానంలోకి దిగనుండటం విశేషం. ఈ మ్యాచ్‌లోనే చరిత్ర తిరగరాయబడే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.ప్రస్తుతం కోహ్లీ 623 అంతర్జాతీయ ఇన్నింగ్స్‌ల్లో 27,975 పరుగులు సాధించాడు. మరో 25 పరుగులు చేస్తే, 28,000 పరుగుల క్లబ్‌లోకి అడుగుపెట్టే మూడో బ్యాట్స్‌మన్‌గా నిలుస్తాడు. ఈ జాబితాలో ఇప్పటి వరకు సచిన్ టెండూల్కర్, కుమార సంగక్కర మాత్రమే ఉన్నారు. అంతేకాదు, సచిన్ కంటే తక్కువ ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధిస్తే, కోహ్లీ మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నట్టే.





## షాకింగ్..2026లో రిటైర్మెంట్ ప్రకటించనున్న ఐదుగురు ప్లేయర్లు.

క్రికెట్ ప్రపంచం మరో కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతోంది. 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ వంటి భారీ టోర్నీలు అభిమానులను అలరించాయి. ఇప్పటికే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్టులకు గుడ్ బై చెప్పగా, స్టీవ్ స్మిత్ వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే అసలైన షాక్ 2026లో ఉండబోతోంది. ఫామ్ లేమి కారణం కావచ్చు లేదా వయస్సు రీత్యా కావచ్చు.. ఐదుగురు స్టార్ క్రికెటర్లు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికే అవకాశం కనిపిస్తోంది. ఆ లిస్టులో ఉన్న పేర్లు వింటే మీరు షాక్ అవ్వాల్సిందే!

సూర్యకుమార్ యాదవ్ : టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పేరు ఈ లిస్టులో ఉండటం అందరినీ ఆశ్చర్యపరిచే విషయమే. 2026 టీ20 వరల్డ్ కప్‌లో ఆయనే టీమిండియాను నడిపించబోతున్నారు. అయితే, గత 25 మ్యాచుల్లో సూర్య కేవలం 244 పరుగులు మాత్రమే చేయగలిగారు. 2024 బంగ్లాదేశ్ సిరీస్ తర్వాత ఆయన బ్యాట్ నుంచి ఒక్క హాఫ్ సెంచరీ కూడా రాలేదు. ఈ ఫామ్ లేమి ఇలాగే కొనసాగితే, వరల్డ్ కప్ తర్వాత సూర్య తన కెరీర్ పై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. గ్లెన్ మాక్స్‌వెల్ : ఆస్ట్రేలియా విధ్వంసక బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్ ఇప్పటికే వన్డేలకు వీడ్కోలు పలికారు. 37 ఏళ్ల వయస్సున్న మాక్స్‌వెల్ 2017 తర్వాత టెస్టులు ఆడలేదు. ప్రస్తుతం కేవలం టీ20ల్లోనే కొనసాగుతున్నారు. 2026 టీ20 వరల్డ్ కప్ ఆయనకు చివరి మెగా టోర్నీ అయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత 2028 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా యువ జట్టును సిద్ధం చేయాలనుకుంటే, మాక్స్‌వెల్ తప్పుకోవాల్సిందే.

డేవిడ్ మిల్లర్ : దక్షిణాఫ్రికా కిల్లర్ మిల్లర్ 2010 నుంచి జట్టుకు వెన్నెముకగా నిలుస్తున్నాడు. 2024 టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో తృటిలో కప్పును చేజార్చుకున్న మిల్లర్, ఆ బాధను మర్చిపోలేకపోతున్నారు. 2026లో మరోసారి తన దేశం కోసం వరల్డ్ కప్ గెలవాలనే పట్టుదలతో ఉన్నారు. ఆ టోర్నీ తర్వాత మిల్లర్ అంతర్జాతీయ క్రికెట్ నుండి నిష్క్రమించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

మహ్మద్ నబీ : ఆఫ్ఘనిస్తాన్ వెటరన్ ప్లేయర్ మహ్మద్ నబీ ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీనే తన చివరి వన్డే టోర్నీ అని ప్రకటించారు. ఆ తర్వాత మరో ఏడాది పాటు టీ20లు ఆడతానని చెప్పారు. ఆ లెక్క ప్రకారం చూస్తే 2026 టీ20 వరల్డ్ కప్ వేదికగా నబీ తన సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలకడం ఖాయంగా కనిపిస్తోంది. అజింక్య రహానే : భారత వెటరన్ బ్యాటర్ అజింక్య రహానే 2023 జూలై తర్వాత టీమిండియా జెర్సీ ధరించలేదు. వైట్ బాల్ క్రికెట్‌లో ఆయనకు చోటు దక్కడం అసాధ్యంగా మారింది. అటు టెస్టుల్లో కూడా యువకులకు ప్రాధాన్యం ఇస్తుండటంతో రహానేకు దారులు మూసుకుపోయాయి. దేశవాళీ క్రికెట్‌లో ఆడుతున్నప్పటికీ, అంతర్జాతీయ క్రికెట్‌కు అధికారికంగా 2026లో వీడ్కోలు పలికే అవకాశం ఉంది.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com